ఏకపక్ష సిఫారసులు సరికాదు

-కమిషన్ నివేదికపై నిరసన

- ప్రభుత్వ ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బ తీస్తున్న విద్యా కమిషన్

చిన్నశంకరంపేట, మార్చి 1, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన నివేదికలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువ అని ప్రస్తావించడం విడ్డూరమని ప్రాథమిక పాఠశాలల రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలయ్య అన్నారు . ఆదివారం నాడు చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం దేశభవిష్యత్తుకు పెట్టుబడిఅని, సమాజనిర్మాణంలో ఉపాధ్యాయులపాత్ర కీలకమన్నారు. విద్యావ్యవస్థ బలోపేతానికి సూచలు చేయాలని ఏర్పాటు చేసిన కమిషన్ ఉపాధ్యాయుల జీతభత్యాలపై వ్యాఖ్యలు చేయడం ఆక్షేపణీయమన్నారు. నాణ్యమైనవిద్య ఇవ్వాలంటే,ఉపాధ్యాయ వృత్తిని ఆకర్షణీయంగా మార్చాలంటే సరైన వేతనం ఇవ్వాల్సిందే అన్నారు. గౌరవప్రదమైన జీతభత్యాలు ఉన్నప్పుడే ప్రతిభావంతులైన యవత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు, సీనియారిటీ ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారా చేయాలనడం అర్ధరహితమని ఇది సర్వీసు నిబంధనలకు వ్యతిరేకమన్నారు. విద్యా కమీషన్ పరిధిలోలేని టీచర్లకు జీతాలు ఎక్కువ అని అనడం ఉపాధ్యాయులను కించర్చడమే అని అన్నారు. జీతాల పెరుగుదల అనేది ధరల పెరుగుదల, జీవన ప్రమాణాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి విద్యా కమిషన్ సిఫారసులను పున:సమీక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ పార్లమెంట్‌లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యం

: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కోహెడ, మార్చి 1, ప్రభాతవార్త : కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొంది ప్రజల దీవెనలతో మొదటి సారిగా మేయర్ స్థానాన్ని కైవసం చేసుకున్నామని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని విజయ్‌నగర్ కాలనీ గ్రామస్తులు బిజెపి పార్టీకి చెందిన సర్పంచ్ కాతం(సాదుల) అమూల్య రాజశేఖర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఆదివారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని రూ.10 లక్షల ఎంపి నిధుల మంజూరు ఉత్తర్వుల కాపీని పాలకవర్గంకు అందజేసి మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల సందర్భగా బిజెపికి చెందిన అభ్యర్థులకు ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామాభివృద్ధి కోసం రూ.10 లక్షల నిధులు ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు ఎంపి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. అన్ని గ్రామాల అభివృద్ధికి సహకరిస్తూనే బిజెపి సర్పంచ్‌లు గెలిచిన గ్రామాలకు పెద్దయెత్తున అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందిస్తానని తెలిపారు. విజయ్‌నగర్ కాలనీ గ్రామానికి సిసి రోడ్ల నిర్మాణం కోసం రూ.15 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఖమ్మం వెంకటేశం, జాలిగం రమేష్, సర్పంచ్ మ్యాకాల స్వర్ణలతసురేందర్‌రెడ్డి, పకిడే సంపత్, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలు..

చిన్నారులు వేషాధారణలతో నృత్యాలు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన చేస్తున్న దృశ్యం

గుమ్మడిదల, మార్చి 01, ప్రభాతవార్త : అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకల్లో చిన్నారులు దేవలోకంలోని దేవకన్యల వేషధారణలతో నృత్యాలు చేయడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆనందోత్సవాలల్లో మునిగిపోయారు. మున్సిపల్ పరిధిలోని శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ హై స్కూల్ గుమ్మడిదల, ఆచార్యాద స్కూల్ అన్నారం, పాఠశాలల యాజమాన్యం కరస్పాండెంట్ చిమ్ముల జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ చిమ్ముల లతా రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ చిమ్ముల మల్లారెడ్డి, అనుభవజ్ఞులైనటువంటి అధ్యాపకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పాఠశాలలను ముస్తాబు చేసి పాఠశాల ప్రాంగణంలో వేదికను ఏర్పాటు చేసి వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి లతోపాటు కౌన్సిలర్ వివిధ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అందరినీ సాదరంగా ఆహ్వానించి వేదికపైకి తీసుకువెళ్లారు. వేదికపై చిన్నారులు నిర్వహించినటువంటి నృత్యాలు తిలకిస్తూ ఆనందోత్సవాలల్లో మునిగితేలారు. పాఠశాల వార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. చిన్నారులు బుడిబుడి అడుగులతో చిందులేస్తుంటే అవి చూసి మనసు ఆనందోత్సవాల్లో మునిగిపోయామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మమ్మల్ని ఆహ్వానించి చిన్నారుల నృత్యాలు తిలకించి ఆనంద ఫార్వస్యం చెందామన్నారు. ఇందుకు పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, మార్చి 1, ప్రభాతవార్త: తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈదులనాగులపల్లిలో ఆదివారం నిర్వహించిన మల్లన్న స్వామి జాతర మహత్సవంలో పటా న్చెరు ఎమ్మెల్యే గూడెం మహి పాల్‌రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్స వాలకు చేరుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని జాతర ఉత్సవ కమిటి నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట నాయకులు రమేష్, శ్రీశైలం, రాజ్‌కుమార్, ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోహెడలో అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

కోహెడ, మార్చి 1,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కోహెడలో ఆదివారం శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనూరు రాములు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, ఆలయ మాజీ చైర్మన్ చుక్క అశోక్, కార్యదర్శి చుక్క శంకర్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల వెంకటస్వామి, మంద శ్రీనాథ్, మహర్షి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్‌లో....

రామాయంపేట కస్తూర్బా విద్యార్థినిల ప్రతిభ...

మెడల్స్ అందుకుంటున్న రామాయంపేట విద్యార్థినిలు

రామాయంపేట, మార్చి 1, ప్రభాతవార్త : జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్‌లో రామాయంపేట కస్తూర్బా విద్యాలయానికి చెందిన విద్యార్థినీలు అద్భుత ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించారు. ఆదివారం నాడు ఫైటర్స్ షాటోకాన్ మార్షల్ ఆర్ట్స్ వారు హన్మకొండలో నిర్వహించిన ప్రథమ జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్‌లో రామాయంపేట కాస్తూర్బా విద్యార్థినీలు 16 మంది పాల్గొనగ అందులో 12 సంవత్సరాల లోపు విభాగంలో 3 గోల్డ్ మెడల్స్, 2 బ్రౌజ్ మెడల్స్, 14 సంవత్సరాల లోపు విభాగంలో 3 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్, 2 బ్రౌజ్ మెడల్స్ సాధించారు. అంతేకాకుండా 12 సంవత్సరాల లోపు కటాస్ విభాగంలో 2 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ సాధించి మొత్తం 100 శాతం (16/16) మెడల్స్ సాధిధినట్లు రామాయంపేట పట్టణానికి చెందిన కరాటే గ్రాండ్ మాస్టర్ రొయ్యల హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ బెల్ట్ మాస్టర్స్ మర్కు శ్యామ్ కుమార్ సగర, మరియు రామకృష్ణ, నాగరాజులను గ్రాండ్ మాస్టర్ హరిప్రసాద్ అభినందించారు. మెడల్స్ సాధించిన విద్యార్థినిలను పాఠశాల స్పెషల్ ఆఫీసర్, పాఠశాల అధ్యాపక బృందంతో పాటు రామాయంపేట ప్రముఖులు విద్యార్థినులను అభినందించారు.

భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం

కౌడిపల్లి, మార్చి 1, ప్రభాతవార్త: జిల్లాలలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆది వారం నాడు భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండియే భక్తుల తాకిడి పెరుగుతుపోయింది. తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ఇంచార్జి ఈవో రంగరావు ఆధ్వర్యంలో ఆలయ పూజారి శివప్ప వేదమంత్రాల నడుమ అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు దర్శనాలను కల్పించారు. శివ సత్తుల శిగాలు, డప్పు చప్పుల దరువుల నడుమ అమ్మవారికి భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకోచ్చి ఆలయం చుట్ట ప్రదక్షణలు చేసిన తర్వాత అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను పెట్టి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అమ్మ ఆశీర్వాచనం పొందారు. కొంత మంది భక్తులు తమ కోరికలు తీర్చిన శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఓడి బియ్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయం సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు తొచినంత విరాళాలు ఇస్తే భక్తులకు కాటేజ్‌లు నిర్మించబడుతాయని ఇంచార్జి ఈవో రంగ రావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర ఆసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ పూజారి రాజేశ్వర్, గ్రామ పెద్దలు సాయాగౌడు, శంకర్, శేఖర్, చల్ల మల్లేశం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తుల దృశ్యం

ఏడుపాయల్లో భక్తుల సందడి...

పాపన్నపేట, మార్చి 1, ప్రభాతవార్త : జగత్ జనని వనదుర్గ క్షేత్రం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మ వారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉండాల్సి వచ్చింది భక్తులు. ఐతే స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు , దీంతో ఎక్కడ చూసినా భక్తుల సందడి నెలకొంది, ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం కుంకుమార్చనలు, తల నీలాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు, ఇందులో భాగంగా వేద పండితులు శంకర శర్మ, పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్ శర్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏడుపాయల నూతన ఈవో వీరేశం ఆలయ సిబ్బంది, సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మచారి, నర్సింలు, బత్తినీ రాజు,వరుణ చారి,నరేష్, తదితరులు ఏర్పాట్లు చేయగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

దుర్గమ్మ సన్నిధిలో కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్....

ఏడుపాయల వన దుర్గ భవాని మాతనురిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ కమిషనర్ రాహుల్ రాజ్ ఆదివారం సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజల అందరిపై ఉండాలని దుర్గామాతను మొక్కుకున్నట్లు రాహుల్ రాజ్ వెల్లడించారు.



సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులతో లింగంగౌడ్

నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న దివ్యభారతి లింగంగౌడ్

గ్రామంలో కోతులను పట్టుకోవడానికి బోనును తయారు చేయించిన లింగంగౌడ్

- ఆ డాక్టరేటు ప్రజలకు కష్టమొచ్చింది అంటే క్షణాల్లో ప్రత్యక్షం

చిన్నశంకరంపేట, మార్చి 1, ప్రభాతవార్త: పేదరికంలో పుట్టి ఉన్నత చదువులు చదవి అతి కష్టమైన ఆర్గానిక్ కెమిస్ట్రీలో డాక్టరేట్ పొంది.... అటు గ్రామానికి, చదవిన పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చాడు ఒ వ్యక్తి. ఉన్నత చదువులు చదివి, కావాల్సిన హోదా సంపాదించుకున్నప్పటికి పుట్టిన ఊరికి ఎద్దైనా చేయాలనే తపనతో గ్రామాభీవృద్ధికి శ్రీకారం చుట్టాడు. చిన్నశంకరంపేట మండల పరిధిలోని మడూర్ గ్రామానికి చెందిన గుడికాడి లింగంగౌడ్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో కష్టపడి డాక్టరేట్ సాధించాడు. హిందూ ధర్మానికి కట్టుబడి భారతీయ జనతా పార్టీలో చేరాడు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీచేయాలని భావించినా, మహిళా రిజర్వేషన్ రావడంతో తన భార్య దివ్యభారతి గౌడ్‌ను రంగంలోకి దింపాడు. తన భార్యను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చాడు. ఇచ్చి హామిలలో ఏది నేరవేర్చకపోయినా సర్పంచి పదవికి రాజీనామ చేస్తానని గ్రామస్థులకు తెగేసి చెప్పాడు. ఎవరెన్ని కుట్రలు చేసినా దివ్యభారతి విజయాన్ని అడ్డుకోలేకపోయారు. సర్పంచి పదవిని భారీ మెజార్టీతో కట్టబెట్టారు. గెలిచిన అనంతరం హామిలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నాడు.

గెలిచిన మర్నాడు ఇచ్చిన మాట ప్రకారం.. నిటి శుద్ధి యంత్రాన్ని అందుబాటులోకి తీసుకోచ్చాడు. గ్రామంలో ఎవరూ చనిపోయినా వారికి రూ.5వేల రుపాయల ఆర్థిక సహాయం, అలాగే ఆడపిల్లల పెళ్లిళ్లకు సహాయం, పాఠశాలలో సెహగల్ ఫౌండేషన్ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. పాఠశాలలో, గ్రామంలో రూ.50వేల రుపాయలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. అలాగే గ్రామంలో నిర్మించనున్న పలు దేవాలయాలకు తన వంతుగా సహాయం అందిస్తున్నాడు. గ్రామంలో 50 వీధిదీపాలను అందు బాటులోకి తెచ్చారు.కోతుల బెడదను తప్పించడానికి 2 బోనులను తయారు చేయించాడు. దోమల నివారణకు ద్విచక్రవా వాహనంపై స్వయంగా తిరుగుతూ ఫాగింగ్ చేయించాడు. గ్రామంలో ఉంటూ గ్రామస్థుల బాగోగులు చూసుకుంటూ వారికి వచ్చిన కష్టాలను తీరుస్తూ గ్రామస్థుల మన్ననలను పొందుతున్నాడు. పదవి ఉన్నా లేకపోయినా నా అనుకునే ప్రతి ఒక్కరికి సేవ చేస్తూనే ఉంటానని లింగం గౌడ్ తెలిపారు.

సుల్తాన్‌పూర్‌లో బోనాల సందడి

చౌటకూరు, మార్చి 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో దుర్గమ్మ, పోచమ్మ తల్లుల 4వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం జాతర మహోత్సవం నిర్వహించారు. జాతర మహోత్సవంలో భాగంగా గ్రామ మహిళలు సాంప్రదాయ బద్ధంగా బోనాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకు పోయి అమ్మవార్లకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాల్లో పాల్గొనేందుకు గ్రామం నుంచి అత్తారింటికి వెళ్లిన గ్రామ ఆడపడుచులు తమ కుటుంబ సభ్యులతో సుల్తాన్‌పూర్‌కు చేరుకోవడంతో గ్రామంలో సందడి నెలకొంది. జాతర ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.

సుల్తాన్‌పూర్‌లో దుర్గమ్మ, పోచమ్మ తల్లులకు బోనాలను ఊరేగిస్తున్న భక్తులు

"వార్తకు స్పందన"

లక్షల్లో వసూలు... వేలల్లో జమ....

గ్రామపంచాయతీకి సొత్తు జమకట్టిన కార్యదర్శి

పాపన్నపేట, మార్చి 1, ప్రభాతవార్త : జాడలేని సొత్తు....జమకాని సొమ్ము... అన్న శీర్షికన వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందించారు. కొండంత వసూలు సొమ్ముకు... గోరంత సొత్తు పంచాయతీ ఖాతా లో జమ చేసి మమ అనిపించారు. గత ఐదేళ్ళ జమ సొత్తు దేవుడెరుగు కానీ ఈ ఏట జాతరలో అటవీ శాఖ స్థలాలలో ఏర్పాటు చేసిన చిరు వ్యాపారుల వద్ద తైబజరు పన్ను వసూలు డబ్బులు లక్షలాదిగా వసూలు చేసినకేవలం 27వేల ఒక్క వంద రూపాయలు జమ చేసి చేతులు దులుపుకున్నారు. ఏది ఏమైనా గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులకు తెలువకుండా వసూలు సొమ్ము చివరకు పంచాయతీ ఖాతా కు చేరింది.

సార్ కష్టాన్ని తీర్చేదెవరు

-ఉద్యోగం పదవీ విరమణ ఆయె, బెన్ఫిట్స్ రాకపాయె

-ఆరోగ్యం క్షీణించిన రిటైర్డ్ ఎస్ఐ ఇస్మాయిల్ పరిస్థితి ఇది

గజ్వేల్, మార్చి 1 (ప్రభాతవార్త): సార్‌ది పెద్ద ఉద్యోగం, ఉద్యోగం ఉన్నన్ని రోజులు తన పిల్లపాపలతో వచ్చిన జీతంతో కుటుంబాన్ని నెట్టు కొచ్చారు. సమాజంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించడం అంటే పెద్ద విషయం అయినప్పటికీ, పదవీవిరమణ తర్వాత జీవనపోరాటం కొనసాగిస్తున్న ఓ వ్యక్తి గజ్వేల్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎస్ఐ మహ్మద్ ఇస్మాయిల్, దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచారు. సుమారు 37 సంవత్సరాలపాటు పోలీస్‌శాఖలో సేవలు అందించిన ఇస్మాయిల్ కానిస్టేబుల్ ఉద్యో గం నుండి మొదలుకొని అంచెలంచెలుగా ఎదిగి ఎస్ఐగా విధులు నిర్వర్తించి సుమారు గత రెండు సంవత్సరాల క్రితం ఎస్ఐగా పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ పొందినప్పటి నుంచి ఆయన కుటుంబ పరిస్థితి రోజురోజుకూ దిగజారింది. కనీస అవసరాల ఖర్చులకు డబ్బులు లేక పోవడంతో పాటు ఎస్ఐగా పదవీ విరమణ పొందిన రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వం తనకు వచ్చే బెనిఫిట్స్‌తో పాటు ఇతర ఇన్సూరెన్స్‌లను ఇవ్వకపోవడంతో అతని కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. అంతేకాకుండా ఈ మధ్య విశ్రాంత ఎస్ఐ మహ్మద్ ఇస్మాయిల్ గొంతు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండగా వైద్యులు ఆపరేషన్ చేశారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో, ఆరోగ్యం అనుకూలించకపోవడం, అప్పులు ఎక్కువ కావడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. జీవితాంతం ప్రభుత్వ సేవలకు అంకితమైనా చివరి దశలో ప్రభుత్వం ఆదుకుంటుందని ఎన్నో ఆశపడ్డా నిరాశే మిగిలింది. ఇస్మాయిల్‌కు పదవీ విరమణ తర్వాత రావాల్సిన గ్రాట్యుటీ, పెన్షన్ సుమారు రూ.60 లక్షల వరకు ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు రాకపోయే సరికి తీవ్ర మనస్థాపానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు వారికి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



ఇస్మాయిల్‌ను పరామర్శించిన వంటేరు

అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులో బాధపడుతున్న రిటైర్డ్ ఎస్ఐ ఇస్మాయిల్‌ను మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ 37 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో పనిచేసిన ఇస్మాయిల్‌కే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్య ఉద్యోగుల పరిస్థితి ఎలా ఉంటుందన్నారు. ఇస్మాయిల్‌కు రావాల్సిన గ్రాట్యుటీ, పెన్షన్ బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఎస్ఐ ఇస్మాయిల్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్ మామిడి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ రహీం, యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి తదితరులు ఉన్నారు.

కమనీయంగా బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం

-పాల్గొని పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శెట్కార్

మనూర్, మార్చి 1, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌లో గత అయిదు రోజులుగా కొనసాగుతున్న బీరప్ప జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బీరప్ప కామరతి కళ్యాణమహోత్సవం కమనీయంగా కొనసాగింది. కళ్యాణమహోత్సవాల్లో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్‌కుమార్ శెట్కార్, పిసిసి సభ్యులు కర్నె శ్రీనివాస్‌లు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాలకు చేరుకున్న నగేష్‌కుమార్‌శెట్కార్, శ్రీనివాస్‌లకు గొల్లకుర్మ సంఘం అధ్యక్షులు మాలశెట్టి సాదరంగా స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమ్య సిద్దారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవాచారి, నాయకులు మాణిక్‌ప్రభు, మోహన్‌రెడ్డి, సతీష్, భూమగొండ, ప్రసాద్, కొండల్‌రెడ్డి, చామకుల పాండు, సాయి చరణ్, మూఢ శ్రీను, గొల్ల కురుమ సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బీరప్ప జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మనూర్, మార్చి 1, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌లో కొనసాగుతున్న శ్రీ బీరప్ప స్వామి జాతర ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటిసి సభ్యులు నాగేందర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పటేల్, పండరి, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ భీమన్న, నాయకులు మన్నన్, గాల్‌రెడ్డి, మల్లేష్, నర్సింలులు ఉన్నారు.



బీరప్ప జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

హుస్నాబాద్‌లో మీటర్ రీడర్ల బిల్లింగ్ సమ్మె బాట

హుస్నాబాద్ రూరల్, మార్చి 1, ప్రభాతవార్త

హుస్నాబాద్ విద్యుత్ డివిజన్ పరిధిలోని మీటర్ రీడర్లు సమ్మె బాట పట్టారు. తమ సమస్యలను గాలికొదిలేసిన యాజమాన్య తీరుకు నిరసనగా మార్చి నెల నుంచి బిల్లింగ్ పనులను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు వామన్ రావు అండ్ అసోసియేట్స్ కాంట్రాక్టర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. పరిధిలో బిల్లింగ్ పూర్తయిన తర్వాత కూడా రీడర్లకు పనిదినాలు కల్పిస్తున్నారని, కానీ టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ హుస్నాబాద్ డివిజన్‌లో మాత్రం ఆ ఊసే లేదని రీడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు కూడా పూర్తిస్థాయిలో పని కల్పించాలని గతంలో అనేకమార్లు వినతిపత్రాలు ఇచ్చినా యాజమాన్యం నుంచి ఉలుకూ పలుకూ లేదని వారు మండిపడుతున్నారు. యాజమాన్యం మొండివైఖరి నశించాలని, తమకు న్యాయం జరిగే వరకు బిల్లింగ్ పనులు చేసే ప్రసక్తే లేదని మీటర్ రీడర్లు స్పష్టం చేశారు. మార్చి 2026 నుంచి హుస్నాబాద్ పరిధిలో బిల్లింగ్ సేవలు నిలిచిపోతాయని, దీనివల్ల కలిగే ఇబ్బందులకు యాజమాన్యమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు.

నిజాంపేట్ సర్కిల్‌లో రోడ్ల మరమ్మతులు తక్షణమే చేయాలి : ఆకుల సతీష్

నిరసన తెలుపుతున్న ఆకుల సతీష్ టీం

నిజాంపేట్, మార్చి 1, ప్రభాతవార్త

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారుల దుస్థితిపై ఆదివారం ఆకుల సతీష్ టీం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నిజాంపేట్ నుండి బాచుపల్లి, బాచుపల్లి నుండి ప్రగతినగర్, ప్రగతి నగర్ నుండి జేఎన్టీయూ వరకు ఉన్న మెయిన్ రోడ్లలో దాదాపు 50 నుండి 100 ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పడి ఉద్యోగస్తులు, వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిజాంపేట్ భవ్యసానంద్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వందల కోట్లు ఖర్చు చేసినప్పటికీ కనీసం ప్రధాన రహదారులను సైతం మరమ్మతు చేయకపోవడం డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రోడ్ల గుంతలను పూడ్చి, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మౌలిక వసతుల కల్పనలో విఫలమైన నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌ను తక్షణమే బదిలీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే అధికారిని నియమించాలని కోరారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిజాంపేట్ సర్కిల్‌ను కలిపినప్పటికీ పారిశుద్ధం, డ్రైనేజ్ సమస్యలు, గుర్రం డెక్క, మురికి నీరు, దోమల విస్తృతి, గుంతల రోడ్లు వంటి అనేక ప్రజా సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్, వినయ్, సువాసిని శక్తి, ప్రసాద్, శశి, హనుమయ్య, మురళి, పాండు, సతీష్, ఎల్ల స్వామి, శ్రీనివాస్, రాము, గోవర్ధన్, సరోజ, సముద్ర వాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి: అలీ భాయ్



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మదర్ ల్యాండ్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ అలీ భాయ్

చిక్కడపల్లి మార్చి 1 ప్రభాతవార్త : సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని మదర్ ల్యాండ్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ అలీ భాయ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అలీ భాయ్ మాట్లాడుతూ.. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రోత్సాహంతో తమ అసోసియేషన్ తరపున నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా అనాథలకు అన్నదానంతో పాటు ఇతర సహాయక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలీ భాయ్ కుమార్తె శశిధ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ శీను, ఎడ్ల మల్లేష్, అబ్దుల్ నవాజ్, వెంకటేష్, శ్రీను, సత్తి, సంతు, శ్రీమాన్, ఎస్. శేఖర్, కె. విశాల్, వేణు, అబ్దుల్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

రచయిత డాక్టర్ ధర్మారావుకు సన్మానం

చిక్కడపల్లి మార్చి 1,ప్రభాతవార్త : అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు గాన మాధుర్యాన్ని, సినీ సంగీత వైభవాన్ని భావితరాలకు అందిస్తున్న గొప్ప వ్యక్తి ప్రముఖ పరిశోధకులు, ఘంటసాల తెలుగు సినీ గాన వైభవం గ్రంథ రచయిత సంస్కృతిరత్న డాక్టర్ కె .ధర్మారావుకే దక్కుతుందని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి లోని ఫాస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ధర్మారావు వివరాలు వెల్లడించారు. ఘంటసాల గాన విశిష్టతను విశ్లేషిస్తూ తాను రాసిన గ్రంథాన్ని అభిమానులు ఇంతగా ఆదరించడం, ముఖ్యంగా కొండయ్య వంటి వీరాభిమానుల సమక్షంలో సన్మానం జరగడం తనకు ఎంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఘంటసాల అభిమానిగా, ఘంటసాల విగ్రహ స్థాపనలో కీలక పాత్ర పోషించిన గుంటూరు పట్టణ లాడ్జీ యజమానుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పొన్నగంటి కొండయ్య. సామాజిక సేవా ప్రముఖుడు చిరుతనగండల ఆంజనేయులు ఆధ్వర్యంలో తనకు జరిగిన సన్మానం జీవితంలో మరిచిపోలేనిదన్నారు. ఫాస్ , ఇట్మా ఫిలిం సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడిగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ధర్మారావు మరిన్ని సత్కారాలు, సన్మానాలు పొందాలని ఆకాంక్షి ంచారు.

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో బస్తీబాట



కాలనీలో పర్యటిస్తున్న సతీష్‌రావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 1, ప్రభాతవార్త

శేరిలింగంపల్లి ఇంచార్జ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు ఆదేశాల మేరకు ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆల్విన్ ఫేస్ 1, వాంబే కాలనీలో స్థానిక ప్రజలతో మమేకమవుతు వారి కాలనీలలో పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ ఈ వాంబే కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ వెవస్థ సరిగ్గా లేదని డ్రైనేజీ నీళ్ల మంజీరా నీళ్ల రోడ్ల మీద పొంగి పొర్లుతుండడంతో ప్రజలు విష జ్వరాలతో అనారోగ్యాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామనీ లేనిపక్షంలో తామే స్వయంగా ప్రజలతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ధర్నాకి కూర్చుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్ రెడ్డి, కార్యకర్తలు, కాలనీ వాసులు, టీంఈఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ నాయకులు మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం ఇచ్చిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి కెటిఆర్ పాల్గొని సలీమ్‌కు ఖర్జూరవు తినిపించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసోజ్ శ్రావణ్,గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునుకుంట్ల ఆనంద్ కుమార్‌గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం

భాగ్యనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సొసైటీ సభ్యులు

యూసుఫ్‌గూడ, మార్చి 1, ప్రభాతవార్త :

ప్రతి ఆరు నెలలకొసారి జరిగే సర్వసభ్య సమావేశాన్ని శ్రీ వివేకానంద్‌నగర్ కాలనీ ఆనుకుని ఉన్న భాగ్యనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఇందులో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించగా అతనితో పాటు సొసైటీ మాజీ అధ్యక్షులు కుమార్ రెడ్డి, సహచరులు చంద్రశేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రాజు, రవిబాబు ఇతర సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా సొసైటీలోని ప్రతి ప్లాట్ ఓనర్ సుమారుగా మూడు వందల నుంచి నాలుగు వందల మంది హాజరయ్యారు. సుమారు 282 ఎకరాల విస్తీర్ణంలో 1425 మంది ప్లాట్ ఓనర్స్ ఉన్నారు. 1990వ సంవత్సరం నుంచి ప్లాట్ ఓనర్లకు మరికొందరికి మధ్య వివాదాలు ఉండటంతో వారి స్థలాలను కాపాడు కోవటంలో ఇబ్బందులు పడ్డారు. 2017లో సొసైటీ ఎన్నికలు నిర్వహించగా అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే బాడీ కొనసాగింది. 2025 తర్వాత ప్రభుత్వ అధికారిని సీఏసీగా నిర్వహించి బాధ్యతలు చేపట్టించినారు. ఇప్పుడు ఎన్నికలు జరిగే అవకాశం వచ్చింది కాబట్టి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే కొందరు ప్రస్తుతం ఉన్న ల్యాండ్ మాఫియాలు తమ స్థలాలను ఆక్రమించి నకిలీ దస్తావేజులు సృష్టించి భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే న్యాయపరంగా తాము పోరాటం చేయటం వలన తమకు స్థానికంగా అందరి సహకారం లభిస్తూ వస్తుందని ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కూడా పూర్తిగా మద్దతుగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం బాధ్యత తీసుకుని ప్రజలను ఆదుకునే దిశగా ఆలోచించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరడం జరిగింది. తాము ఇక్కడ ప్లాట్లు కొని సుమారు 30 ఏళ్లు దాటిందని తమ సొంత ఇంటి కళ నెరవేరేలా ఇల్లు నిర్మించుకునేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమారెడ్డి, దశరథరామిరెడ్డి, రవిబాబు, చంద్రశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ, శ్రీనివాస్ గుప్తా, నందగోపాల్, బిఎస్ఎన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకం

కరుణాకర్‌రెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఉద్యమకారులు చిత్రంలో చంద్రకుమార్, వెంకన్న తదితరులు

సైఫాబాద్, మార్చి 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లేక్క చేయకుండా ఉద్యమించిన ఉద్యమకారులకు అనుకూలంగా రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయమని పలువురు వక్తలు చెప్పారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఉద్యమకారుడు వెంకన్న అధ్యక్షతన ఉద్యమకారుల సమ్మేళనం జరిగింది. ఉద్యమకారుల తరపున హైకోర్టులో కేసును బలంగా వాదించిన కరుణాకర్‌రెడ్డి దంపతులను ఈ సమ్మేళనంలో వక్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ ఉద్యమకారుల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు న్యాయ వ్యవస్థలో చారిత్రాత్మకమైనదన్నారు. తెలంగాణ ఉద్యమం సువర్ణ అక్షరాలతో లిఖించదగినదన ఉద్యమం అన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు అమలు జరిగేంతవరకు న్యాయపరంగా, ప్రజాస్వామ్య పద్దతిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, హైకోర్టు ఆదేశాల ప్రకారం తీర్పు అమలు చేసేంతవరకు ఉద్యమకారులు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఉద్యమకారులు గోల్లపల్లి నాగరాజు, అంబు రాథోడ్, గుండా యాదగిరి, దేశమల్ల యాదగిరి, జానికిరెడ్డి, సుల్తాన్ యాదగిరి, పి.నాగరాజు, గోపాల్, తిరుపతయ్య, దేవరాణి, శ్రీనివాస్, అనంతుల మధు తదితరులు మాట్లాడుతూ 9 మంది తెలంగాణ ఉద్యమకారులు హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్, గుర్తింపు ఇస్తామని ప్రకటించి ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొందన్నారు. ఆదే విధంగా ప్రభుత్వం హామీలను, హైకోర్టు తీర్పును అమలు చేయాలని వారు కోరారు.

సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు : మర్రి రాజశేఖర్ రెడ్డి



ఎమ్మెల్యే మర్రి శేఖర్ రెడ్డికి వివరిస్తున్న కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు

నేరేడ్ మెట్, మార్చి 1,ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిను బోయినపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పలువురు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు కలిసి తమ ప్రాంతాల సమస్యలను వినతి పత్రాల ద్వారా వివరించారు. మచ్చబొల్లారం డివిజన్‌లో ఏడు కాలనీల డ్రైనేజీ ట్రంక్ మెయిన్ సమస్య, మోలాలి వినాయకనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు, ఈస్ట్ ఆనంద్‌బాగ్ సత్య రాఘవేంద్ర కాలనీ లంబాడి బస్తీలో వీధి దీపాలు ఏర్పాటు, అడ్డుగా ఉన్న స్తంభాల తొలగింపు వంటి అంశాలను ప్రతినిధులు ప్రస్తావించారు. తాళ్ల బస్తీ–మల్కాజ్‌గిరి మార్గంలో రైల్వే ఆర్‌యూబీ వద్ద సీసీ రోడ్డు, విద్యుత్ దీపాల ఏర్పాటు కోరారు. వెంకటాపురం డివిజన్ కామాజిగూడలో సింగిల్‌ఫేజ్ నుంచి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా, వంగిపోయిన స్తంభాల పునర్నిర్మాణం, ఖానాజిగూడలో ట్రాన్స్‌ఫార్మర్ మార్పు, సీసీ రోడ్డు నిర్మాణం, స్మశానవాటికలో మౌలిక వసతుల కల్పనపై విజ్ఞప్తి చేశారు. నేరేడ్మెట్ ఓల్డ్ పీఎస్ఎస్ఆర్‌డీజీ పాఠశాల పరిసరాల్లో యువత అసాంఘిక కార్యకలాపాలపై క్రమం తప్పకుండా పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. సమస్యలను ఓర్పుతో విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో వెంటనే సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బసవతారకంలో గ్యాస్ట్రిక్ క్యాన్సర్ల పై ప్రత్యక్ష కార్యశాల



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

జూబ్లీహిల్స్, మార్చి 1, ప్రభాతవార్తః

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, పరిశోధన సంస్థ(బిఐఎసిహెచ్ అండ్ ఆర్ఐ)లో గ్యాస్ట్రిక్ క్యాన్సర్ల చికిత్సపై ప్రత్యేక సర్జికల్ కార్యశాల నిర్వహించారు. రెండు రోజులపాటూ నిర్వహించిన కార్యశాలలో ప్రధానంగా గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌కు సంబంధించిన పలు అంశాలపై ప్రత్యక్షంగా ప్రదర్శించడంతోపాటూ చికిత్సకై అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పద్దతులను వివరించారు. ఈ కార్యశాలలో తొలి రోజు గాస్ట్రిక్ సర్జరీకి సంబంధించి ప్రత్యక్ష, లాప్రోస్కోపిక్, ఆధునిక రోబోటిక్ సర్జరీ విధానాల పట్ల అవగాహన కలిపించడంతోపాటు ఆయా పద్దతులను ఏ పరిస్థితులలో వినియోగించవచ్చేనే విషయంపై వివరించారు. రెండో రోజైన ఆదివారం చికిత్స అందించేటపుడు ఎదురయ్యే ఇబ్బందులు, వాటి పరిష్కార మార్గాలను వివరించారు. బసవతారకం ఆసుపత్రి మెడికల్ డైరక్టర్ డా. టియస్ రావు మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణల కారణంగా చికిత్స అందించే పద్దతులు ఆధునీకరించబడుతున్నాయని అన్నారు. ఈ చికిత్సా పద్దతులతోపాటూ వైద్యులు తమ అనుభవాలను, నైపుణ్యాలను ఇలాంటి కార్యశాలలో తెలియజేయడం ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించే వీలవుతుందన్నారు. వైద్యులు డా. చంద్రశేఖరరావు, డా జియస్ రాజు, డా ముక్తా శ్రీనివాసులు, డా. ప్రతాపరెడ్డి, డా. కల్పనా రఘునాథ్, డా. ఫణి కోటేశ్వర రావు, డా సెంథిల్ రాజప్ప, డా. సుజిత్ పట్నాయక్‌తోపాటు హాస్పిటల్‌లోని వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, తెలంగాణా నలుమూల నుండి వచ్చిన అంకాలజిస్టులు, సర్జన్స్, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ధికి అవార్డుల పంట



పేరి నాగేశ్వర్ కు అవార్డులను ప్రధానం చేస్తున్న డిస్ట్రిక్ట్ గవర్నర్ పంపాటి నగేష్

చిక్కడపల్లి మార్చి 1 (ప్రభాతవార్త) :

సమాజ సేవ, నిస్వార్థ అంకితభావం లక్ష్యంగా ముందు కు సాగుతున్న లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది 202425 సంవత్సరానికి గాను పలు ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకుంది. ఆదివారం లయన్స్ భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పంపాటి నగేష్ ఈ అవార్డులను క్లబ్ కార్యదర్శి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పేరి నాగేశ్వర్ రావు, పేరి విజయలక్ష్మి లకు ప్రదానం చేశారు. విద్య, వైద్యం, పర్యావరణం, ఆకలి నిర్మూలన వంటి కీలక రంగాల్లో క్లబ్ చేసిన విస్తృతమైన సేవలకు గాను జిల్లా మరియు మల్టిపుల్ స్థాయిలలో ఈ గౌరవ గుర్తింపులు లభించాయి. బెస్ట్ స్కూల్ అడాప్షన్ , ఎక్సలెంట్ హంగర్ రిలీఫ్ , ఎక్సలెంట్ ట్రీ ప్లాంటేషన్, అవుట్‌స్టాండింగ్ హెల్త్ క్యాంప్స్ అవార్డు లను క్కించుకున్నారు. బెస్ట్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ గా పేరి నాగేశ్వర్ రావు అవార్డు దక్కించుకున్నారు. పంపాటి నగేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ శతాబ్ది సభ్యుల సేవలను ముక్తకంఠంతో కొనియాడారు. క్లబ్ పూర్వాధ్యక్షులు కందాల శ్రీనివాస్, కార్యదర్శి పేరి నాగేశ్వరరావు నాయకత్వాన్ని,క్లబ్ సభ్యులందరి సమష్టి కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

దోమల నివారణపై బిజెపి ధర్నా



ధర్నాలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

నిజాంపేట్, మార్చి 1, ప్రభాతవార్త

డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలకు కారణమవుతున్న దోమల సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని బిజెపి శ్రేణులు డిమాండ్ చేశారు. ఆదివారం బాచుపల్లిలో కాసాని సంతోష్, గజ్జల సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నాలో ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి మాట్లాడుతూ పెరుగుతున్న దోమల కారణంగా ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ ప్రాంతంలోని డ్రైనేజీలు, చెరువులు, మౌలిక వసతులు సరిగా లేకపోవడం వల్లే దోమల వ్యాప్తి పెరుగుతోందని ఆరోపించారు. వెంటనే ఫాగింగ్, శానిటేషన్ చర్యలు చేపట్టి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, కార్పొరేషన్ అధ్యక్షులు ప్రసాద్ రాజు, భిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, రచ్చ చక్రధర్, దాసు నాగరాజు, పద్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

ముషీరాబాద్ ఐటీఐలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం

ప్రసంగిస్తున్న చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు

చిక్కడపల్లి మార్చి 1 (ప్రభాతవార్త) : విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ముషీరాబాద్ ఐటీఐ కళాశాలలో నిర్వహించిన అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందితో కలిసి విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ పెరుగుతున్న వాహన రద్దీ దృష్ట్యా ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి (పిలియన్ రైడర్) కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారందరూ రక్షణ కోసం సీట్ బెల్ట్ ధరించడం విస్మరించకూడదు, వాహనాలను ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరం, కావున సరైన పద్ధతిలోనే ఓవర్‌టేక్ చేయాలి, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం, అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రాణాలకే ముప్పు, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడటం వల్ల ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాలు జరుగుతాయి, మద్యం తాగి వాహనం నడపడం నేరమే కాకుండా మృత్యువును ఆహ్వానించడమేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, అడిగిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని విద్యార్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఎస్ఐ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించని హోటళ్లు...తనిఖీ చేయని జిహెచ్ఎంసి ఫుడ్ ఇన్స్పెక్టర్లు

గోషామహల్,మార్చి 1ప్రభాతవార్త: మున్సిపల్ ఉన్నతాధికారుల ఉదాసీనత.... క్రింది స్థాయి ఫుడ్ ఇన్స్పెక్టర్ల అవినీతి వెరసి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్న హోటళ్లు ప్రజల అనారోగ్యానికి కారణ భూతాలుగా మారుతున్నాయి. గోషామహల్,నాంపల్లి నియోజకవర్గాలలోని పలు ప్రాంతాల్లోని ఆయా హోటళ్ళలో అపరిశుభ్రత వాతావరణం నెలకొని వాటిలో ఆహారాన్ని భుజించిన ప్రజలు అస్వస్థత పాలవడం జరుగుతుంది. గోషామహల్ నియోజకవర్గంలోని బేగంబజార్, సిద్దింబర్‌బజార్, గౌలిగూడ, అఫ్జల్‌గంజ్, చుడీబజార్, గోషామహల్, దారుసలాం, ఎక్‌మినార్, అబిడ్స్ , హన్‌మాన్‌టేకిడి, దూల్‌పేట్, జీన్సి ఛౌరాహి తదితర ప్రాంతాలలో ఉన్న హోటళ్లలో అపరిశుభ్రత తాండవిస్తోందన్నారు. కలుషీత నీరు, అపరిభ్రత వాతావరణంలో తయారైన ఇరుకు గధుల్లో ఏర్పాటుతున్న హోటళ్లకు అధికారులు ఏ విధంగా అనుమతులుమంజూరు చేస్తున్నారో అర్ధంకావడం లేదు. మహానగరపాలకసంస్ద ఫుడ్ ఇన్స్పెక్టర్లు సైతం మాముళ్లకు అలవాటు పడి అపరిశుభత ఉన్న హోటళ్ల తనిఖీలను గాలికి వదిలేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లను చూసి చూడనట్లుగా వదిలి వేయడంతో అవి ప్రజలకు అనారోగ్యాన్ని చేకూర్చుతున్నాయి ముఖ్యంగా కలుషీత నీరు సమస్యాత్మకంగా తయారయ్యింది. హోటల్ నిర్వాహకులు బయట నుండి బోరింగ్ నీటిని తీసుకు వచ్చి హోటళ్లలో వినియోగిస్తున్నారు. ఇక ఆహార పదార్ధాల పరిస్దితి కూడా అధ్వాన్నంగా ఉంటుంది. నాసిరకం నూనెలను వాడి కుళ్లిన కూరగాయలు, మాంసాలను వాడి ఆహార పదార్ధాలను తయారు చేస్తున్నారు. వీటిని భుజించిన ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్న మహానగరపాలకసంస్దశాఖ ఉన్నతాధికారులు అపరిశుభ్రత నెలకొన్న హోటళ్ల విషయంలో తగిన దృష్టి సారించడంలేదు. దీంతో క్రింది స్థాయి సిబ్బంది కూడా ఈ హోటళ్ల నుండి మాముళ్లు తీసుకుని ప్రజా రోగ్యానికి గాలికి వదిలేస్తున్నారు. మహానగరపాలకస ంస్ద ఉన్నతాధికారులు ఏదైనా పరిస్దితి విషమించినప్పుడే కళ్లు తెరుస్తున్నారో తప్ప మిగతా సమయాల్లో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని పౌరులు వాపోతున్నారు. హన్‌మాన్‌టేకిడిపరిసరాలలో ఉన్న టిఫిఎన్‌సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్లు బయటపరిశుభ్రతగా ఉండగా, వంటలుచేసే రూమ్‌లో పూర్తిగా అపరిశుభ్రతగా ఉంటున్నాయి. ఫుడ్ అధికారులు, సిబ్బంది ఉన్నారా అసలు ఉన్నాడా, లేదా అనుమానం కలుగుతోంది. అంత ఎస్.ఎఫ్.ఐ కన్నుసైగల్లో కొనసాగుతున్నాయి.

నెల కాగానే మాముళ్ల వస్తు న్నాయి. ఉన్నతాధికారులు శాఖ ఇక నైనా స్పందించి అపరి శుభ్రత నెలకొన్న హోటళ్లపై కఠిన చర్యలు తీసుకుని ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

గాంధీనగర్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి , మార్చి 1 ప్రభాతవార్త:

గాంధీనగర్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా ప్రారంభమైంది. ఆధ్య ఐ కేర్ హాస్పిటల్ నేతృత్వంలో , వాసవి ట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని స్థానిక మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న పేదల కోసం ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. పేదలకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి, మందులు మరియు కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న ఆధ్య ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ పల్లవి రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు వాసవి ట్యూషన్స్ శ్రీ ప్రభు కుమార్ గారిని మరియు వారి సిబ్బందిని అభినందించారు. బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్, వీఎస్టి రాజు, పి.నర్సింగ్ రావు, ఆనంద్ రావు, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, సతీష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రంథ పురస్కారాలకు ఆహ్వానం

నాంపల్లి, మార్చి 1 ప్రభాతవార్త :

2026 సంవత్సరానికిగాను తెలంగాణ సారస్వత పరిషత్తు తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రంథ పురస్కారాలకు తెలంగాణ రాష్ట్రవ్యాప్త రచయితల నుండి ఆహ్వానిస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య తెలిపారు. 2024, 2025 సంవత్సరాలలో తొలిసారి ముద్రణ పొందిన పుస్తకాలు ఈ పోటీకి అర్హమవుతాయని ప్రకటించారు. పద్య / గేయ కవిత్వం, వచన కవిత్వం, కథ, నవల, బాలసాహిత్యం, సాహిత్య విమర్శ, ఇతర ప్రక్రియలు అనే ఏడు విభాగాలలో 20వేల నగదు పురస్కారాలు అందజేయనున్నట్లు ఆయన వివరించారు. కవిత్వం 60 పుటలకు (పేజీలు), మిగతా ప్రక్రియల్లో పుస్తకాలు 100 పుటలకు తక్కువ ఉండరాదు. ప్రత్యేకంగా పిల్లలకోసం అన్ని ప్రక్రియల్లో చేసిన రచనలు బాలసాహిత్యం కోవకు వస్తాయి. బాలసాహిత్య రచనలకు పుటల పరిమితి లేదు. ఎం.ఫిల్, పిహెచ్‌డి సిద్ధాంత గ్రంథాలు పోటీకి పరిశీలించబడవని స్పష్టం చేశారు. ఒకసారి పరిషత్తు పోటీలో ఉత్తమ గ్రంథ పురస్కారం పొందినవారు మళ్లీ పోటీకి పంపరాదు. పోటీకి గ్రంథాలు పంపేవారు జన్మతః తెలంగాణ వారై ఉండాలని, ఇతర ప్రాంతాల వారు పోటీకి అర్హులు కారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9603727234 మొబైల్ నంబరులో సంప్రదించవచ్చునని, రచయితలు తమ పుస్తకాలను మూడు ప్రతుల చొప్పున తెలంగాణ సారస్వత పరిషత్తు, బొగ్గులకుంట, తిలక్‌రోడ్, అబిడ్స్, హైదరాబాద్–500001 చిరునామాకు 2026 మార్చి 25లోగా పంపాలని జె.చెన్నయ్య తెలిపారు.

జనప్రియానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహించాలి

యూసుఫ్‌గూడ, మార్చి 1, ప్రభాతవార్త : గాయిత్రినగర్ డివిజన్ పరిధిలోని జనప్రియానగర్ బస్తీలో అధ్యక్షుని ఎన్నికలు సకాలంలో జరిపించాలని కోరుతూ ఆదివారం సమావేశం నిర్వహిస్తున్నారు. బస్తీలో ఎన్నికలు జరిగి దాదాపు ఐదు సంవత్సరాలు పూర్తయ్యిందని అధ్యక్షుని పదవీకాలం అయిపోయినప్పటికీ ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో బస్తీ వాసులంతా ఏకతాటి పైకి వచ్చి స్థానికంగా సమావేశం నిర్ణయించుకోవటం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. తొందర్లోనే మరో సమావేశం ఏర్పాటు చేసుకుని ఎన్నికల తేదీలను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.రామారావు, గోపాల్‌నాయక్, వెంకటేష్, లక్ష్మినారాయణ, శ్రీహరి, శ్రీనివాస్ నేత, నరసింహారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జనప్రియానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుని పదవీ కాలం పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించకపోవడం పట్ల ప్రస్తుత అధ్యక్షులు కొండమ్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తాము ఎన్నికల నిర్వహణకు వ్యతిరేకులం కామని తమ పదవీకాలం పూర్తయినప్పటికీ తాము ప్రజలకిచ్చిన వాగ్దానాలల్లో స్థానికంగా దేవాలయాల నిర్మాణం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని అవిపూర్తయిన తర్వాత తాము ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమేనని పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశం గురించి తనకుగాని కమిటీ సభ్యులకు గాని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కొందరు ఏకపక్షంగా సమావేశం నిర్వహించారని ఆరోపించారు.

కూకట్‌పల్లిలో 20 కెపిహెచ్‌బిలో 7 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 1, ప్రభాతవార్త

కూకట్‌పల్లి, కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మద్యం మత్తులో వాహనాలు నడిపి పోలీసులు చేపట్టిన తనిఖీల్లో దొరికారు. దీంతో కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 20 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు కెపిహెచ్‌బి కాలనీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలియజేశారు.

విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి : బండి రమేష్

స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 1, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ పేర్కొన్నారు. మూసాపేట జనతానగర్‌లోని కే రోడ్డు హై స్కూల్ కేర్ గుడ్ హై స్కూల్ 21వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటుందన్నారు. పిల్లలకు ఆస్తులు పంచకపోయినా మంచి విద్యను అందించడం ద్వారా వారి జీవితంలో చక్కగా స్థిరపడేలా చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు నిర్వాహకులు సుభాష్ చంద్రబోస్, రజనీ, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కుమార్తెపై మారుతండ్రి లైంగిక వేధింపులు

జూబ్లీహిల్స్, మార్చి 1, ప్రభాతవార్తః

కుమార్తెపై మారుతండ్రి లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటన ఫిల్మ్‌నగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిల్మ్‌నగర్ ప్రాంతంలో నివసించే ఒక బాలిక(16)తో ఆమె మారుతండ్రి కొంత కాలంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. బాలిక వ్యక్తిగత భాగాలను తాకేవాడు. ఇంట్లో తల్లిలేని సమయంలో ఇలా పలుమార్లు బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. జరిగిన సంఘటనను బాలిక తల్లి దృష్టికి తీసుకెళ్లగా ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు నిందితుడైన మారుతండ్రి శేఖర్‌పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఎస్ మక్తాలో తప్పిపోయిన బాలుడు..

తప్పిపోయిన బాలుడు వెంకటాద్రి.

బేగంపేట మార్చి 1,ప్రభాతవార్త

లేక్‌పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖైరతాబాద్ ఎంఎస్‌మక్తాలో 13సంవత్సరాల బాలుడు అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. యాదమ నాగరాజు అనే డ్రైవర్ కుటుంబం ఎంఎస్ మక్తాలో నివాసం ఉంటుంది. ఫిబ్రవరి 27న సాయంత్రం ఇంటికి వచ్చిన నాగరాజు చిన్న కుమారుడు వెంకటాద్రి(13) రాత్రి 8గంలకు ఆడుకోవడానికి బయటకు వెళ్లాడు. రాత్రిగం 10లకు తిరిగి ఇంటికి చేరుకున్నాడు. ఈ సమయంలో ఆలస్యంగా ఇంటికి రావ డంపై తండ్రి వెంకటాద్రిని మందలించాడు. భయపడిన బాలు డు వెంటనే ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. అప్పటి నుంచి తిరిగి ఇంటికి చేరలేదు. దీంతో బాలుడు కుటుంబ స భ్యులు బంధువుల ఇళ్లు, బస్‌స్టేషన్లు ,రైల్వేస్టేషన్లలో గాలించి నా బాలుడి ఆచూకి లభ్యం కాలేదు. దీంతో ఆదివారం లేక్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాలుడు సుమారు 5.4అ డుగుల ఎత్తు, తెల్లని రంగు, సన్నగా ఉంటాడన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో తెలుపు రంగు కుర్తా, నల్ల ఫ్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. కుడిభు జంపై మచ్చ ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, బాలుడి సమాచారం తెల్సిన వారు పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని తెలియజేయాలని పోలీసులు కోరారు.

త్వరలోనే సింగపూర్ సాంకేతికతో రక్షిత నీటి సరఫరా

-అందరి సహకారంతో జిల్లాలోనే ఉత్తమ పంచాయతీగా నిలపడమే తన లక్ష్యం

కొడిపల్లి, మార్చి 1, ప్రభాతవార్త: తనకు జన్మనిచ్చిన సొంత గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడానికి, తాను నమ్ముకున్న పార్టీ నాయకులు సర్పంచుల ఎన్నికల్లో మద్దతు తెలుపకున్న మనోధైర్యంతో యువజన సంఘాల సభ్యుల సహకారంతో కాంగ్రెస్ పార్టీ తరపున ఒంటరి పోరాటం చేసి భారీ మెజార్టీతో విజయం సాధించిన కొడిపల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడు గ్రామ ప్రజల మౌళిక వసతులైన నీరు, ఆరోగ్యం, వీధి దీపాలంకరణ, మురికి కాలువ పూడిక తీతతోపాటు దోమల నివారణలో ఫాగి పొగ వేయుటతో గ్రామాభివృద్ధిని వేగవంతం చేస్తూనే, తోటి సర్పంచులకు స్ఫూర్తిదాయకుడిగా నిల్చుతున్నాడు. సర్పంచుల ఎన్నికలు జరిగి రెండు నెలల పూర్తి కావస్తున్న అభివృద్ధి పథంలో నడిపించుటకు గానుతన సాయశక్తుల కృషి చేస్తున్నాడని అనడానికి ఆతిశయోక్తికలదు. ఎన్నికల నామినేషన్ల ప్రారంభం కాక ముందే త్రాగునీటి సమస్యపై దృష్టి సారించి తన సొంత డబ్బులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోరు వేయించి, కొత్త కాలనీ వాసులకు నీటిసమస్య తీర్చిన వ్యక్తిగా నిల్చిపోయాడు. గెలిచిన వెంటనే మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసుకోనే దర్గా వద్ద నీటి సమస్య తీర్చుటలో బోరు వేయగా పుష్కలంగా నీరు రావడంతో బోరుమోటార్ సైతం బిగించి, మైనార్టీల దహార్తి తీర్చినాడు. మండల కేంద్రమైన కొడిపల్లి బాలురబాలికల ఉన్నత పాఠశాలలో నీటి సమస్యకారణంగా మధ్యాహ్న భోజనంకు ఇబ్బందులు ఉన్నట్లు విద్యార్థులు సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడు వద్ద తెలియజేయగానే వెంటనే బోరు వేయించి, నీటి సరఫరా పైపులైన్లు బిగించి రక్షిత నీటి ట్యాంక్‌కు బిగించి విద్యార్థులకు అండగా నిల్చిన మహానీయుడు. గ్రామ పూర వీధులు గత పాలకుల పుణ్యమా రోజుల తరబడి కారుచీకటి కమ్ముకుని రాత్రులందు ప్రజలు తిరుగుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు, ప్రజలకు నిరంతరం రాత్రులందు విద్యుత్తు దీపాకాంతులతో వెలుగుతూ ఉండేందుకు గాను ప్రయివేట్ ఎల్ఈడి బల్బులు కంపెనీతో ఐదు సంవత్సరాల కాలపరిమితిపై ఒప్పందం కుదుర్చుకుని గ్రామపూర వీధుల గుండా ఎల్ఈడి విద్యుత్తు దీపాలను వెల్గించిన ప్రకాశదాతగా సర్పంచు ప్రజల మనస్సులను గెల్చుకున్నాడు. అంతేకాకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కూడ తన కంటూ ఒక బాధ్యత ఉందని భావించి, గ్రామంలోని అన్ని మురికి కాలువలలో పూడికలు తీయించి, దోమల సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తగా దోమల నివారణ మందును ఫాగి యంత్రం చేత ఊరుమొత్తం పొగ వేయించాడు. బతుకమ్మ తాండలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం లేక అటవీ ప్రాంతం దగ్గరలో ఉండటంతో విషసర్పాలు తిరుగుతున్నట్లు తాండ వాసులు, ఉపాధ్యాయులు సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడు దృష్టికి తీసుకురాగానే ప్రత్యేక నిధులతో ప్రహరీ గోడనిర్మాణం పనులు వేగవంతం చేయించారు. అంతే కాదు త్వరలోనే సింగపూర్ దేశ సాంకేతిక పరిజ్ఞానంతో రక్షిత నీటి ట్యాంకుల వద్ద నీటిని ట్యాంక్‌లోకి పంప్ చేసే పైపులకు నీటి శుద్ధ యంత్రాలను బిగించి నీటిని శుద్ధి చేసిన తర్వాతనే ట్యాంక్‌లో నీటితో నింపిన పిదప గ్రామస్థులకు త్రాగునీటిని సరఫరా చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇతనికి ఎల్లప్పుడు తోడుగా గ్రామ ఉపసర్పంచ్ ఓబలాషి శ్వేత మల్లికార్జున్ గౌడు, కార్యదర్శి వెంకటేశం, కారోబార్ యేల్లం, జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు కౌడ శ్రీనివాస్ గుప్తా, నాండ్ల వెంకటేశం గుప్తా, కుర్మసంఘం జిల్లా నాయకులు బోంబాయి లక్ష్మన్ యాదవ్, గ్రామ పెద్దలు చంద్రం దుర్గాగౌడు, పుండరీకం గౌడు, ఓబలాషి రమేశ్ గౌడు, పొన్నం మనోహర్ గౌడు, ఓబలాషి సత్యనారాయణగౌడు, బచ్చలి నాగరాజు, భూమయ్య పటేల్, సంధ్యగళ్ల మల్లేశం, సుభాష్ గౌడు, కిషోర్ గౌడు, వెంకటేశం గౌడు, దర్జి చంద్రం, ఉడుత రాజు, రసూల్, హైమద్, అన్వర్, వార్డు సభ్యులు దేవేందర్ కుమార్, మక్కాల్, అజ్మీర రమేశ్, రాజురెడ్డి, సంధీప్ కుమార్, బర్ల మహేశ్, బిఆర్ఎస్ నాయకులు పోల నవీన్, బీస పురుషోత్తం, మొల్ల పాషా, వీరేశం గౌడు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

కోసి వీధులలో ఫాగి మందు స్ప్రే చేయిస్తున్న జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడు

బాధిత కుటుంబీకులను పరామర్శించిన హరీష్‌రావు

చిన్నకోడూరు/సిద్ధిపేట రూరల్, మార్చి 1,ప్రభాతవార్త :
చిన్నకోడూరు మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బోడిగే అనసూయమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఆదివారం పాల్గొన్నారు. ఆమె జ్ఞాపకార్థం కుమారులు గ్రామానికి వైకుంఠరథం, శవపేటికను హరీష్‌రావు సమక్షంలో అందజేశారు.

సిద్ధపేటలో బిఆర్ఎస్ నాయకులు మోహిజ్‌ను పరామర్శిస్తున్న హరీష్‌రావు

అనసూయమ్మ సర్పంచ్‌గా పని చేసిన సమయంలో గ్రామాన్ని అన్నింటిలో ఆదర్శంగా నిలిపారని తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కూర మాణిక్యరెడ్డి,కామని శ్రీనివాస్,మేడికాయల వెంకటేశం, కొండం రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ
సిద్ధిపేట పట్టణంలోని సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మోహిజ్ తల్లి మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. నారాయణరావుపేట మండలని వివిధ గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మల్యాల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ కవిత మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి తల్లి మునిగేల కిష్టయ్య తల్లి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అలాగే పార్టీ నాయకులు రాజేందర్‌గౌడ్, భూమ్రాజ్ తండ్రి చనిపోగా ఆయా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. బ్యాగరి పర్శరాములు తల్లి చనిపోగా, శ్రవణ్ ఆత్మహత్య చేసుకోగ బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయడిపన పార్టీ నాయకులు రవిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఆనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి రూ.5 వేల ఆర్థిక సహాయం

సిద్ధిపేట అర్బన్, మార్చి 1,ప్రభాతవార్త :
సిద్ధిపేట పట్టణంలోని 41వ వార్డుకు చెందిన అంబటి రమేష్ ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బి.రమేష్ ఫౌండేషన్ సభ్యులు బాసంగారి వెంకట్ మానవత్వాన్ని చాటుకున్నారు. త్రీవ ఆర్థిక ఇబ్బందులో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కింద రూ.5 వేలు అందజేశారు. అంబటి రమేష్ ఆనారోగ్య పరిస్థితిని మెదక్ ఎంపి రఘునందన్‌రావు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. బి,రమేష్ ఫౌండషన్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కెమ్ముసారం సంతోష్, భోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మారెడ్డి గూడెంను సందర్శించిన ఆదాయపు పన్ను శాఖ జేసి

చౌటకూరు, మార్చి 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడంను ఆదివారం

బొమ్మారెడ్డి గూడెంను సందర్శిస్తున్న ఆదాయపు పన్ను శాఖ జేసి సుధాకర్

ఆదాయపు పన్ను శాఖ సంయుక్త కమీషనర్ డాక్టర్ సుధాకర్ నాయక్ సందర్శించారు. జేసి సుధాకర్ నాయక్ గ్రామంలో పర్యటించి పల్లె ప్రకృతి వనంలో శ్రమదాన కార్యక్రమంలో నిర్వహించారు. గిరిజన బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థులతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. గ్రామస్థులు ఐక్యమత్యంతో ఉంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్‌నాయక్, వార్డు సభ్యులు గోపాల్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్, బ్రహ్మానందరెడ్డి, గోపాల్‌రెడ్డి, గణపతి నాయక్, కిట్టు, సర్వన్, నందులాల్, సురేష్, శ్రీనివాస్, ఆంజనేయులు, నర్సింహా, రాజు, సురేందర్, ఆనంద్, సంతోష్, విజయ్,, సంగ్య, లోకేష్, బాల, సుభాష్, అవినాస్, విగ్య, హీరసింగ్‌లు పాల్గొన్నారు.

చేసిన హామీలను అమలు చేస్తున్నాం

-మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు

రామచంద్రాపురం, మార్చి 1, ప్రభాతవార్త: ఇటీవల ముగిసిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని దశల వారిగా అమలు చేస్తున్నామని మెదక్ బిజెపి ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. చేసిన హామిలో భాగంగా బీహెచ్ఈఎల్ ఎంఐజి సొసైటీ నుంచి తెల్లాపూర్ సాయిబాబా ఆలయంకు వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) ట్రాపిక్ అవసరాలను తీర్చలేకపోతుండటంతో రైల్వే అధికారులతో చర్చించి కొత్త ఆర్‌యుబిను అధికారికంగా మంజూరు చేయించామని గుర్తు చేశారు. కొత్త ఆర్‌యుబి నిర్మాణానికి అవసరమైన రోడ్డు విస్తరణకు ఆదివారం స్థానికులతో చర్చించి ఒప్పించామన్నారు. తెల్లాపూర్ ఎంఐజి నుంచి ఆర్ఆర్ 7 ప్రాంతానికి ఎలాంటి రోడ్డు కనెక్టివిటి లేనందున కొత్త రైల్వే ఫుట్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని,

స్థానికులతో మాట్లాడుతున్న మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు

తెల్లాపూర్ వరకు ఆగుతున్న రైళ్లను ఈదుల నాగులపల్లి వరకు విస్తరించేందుకు దక్షిణ మధ్య రైల్వే జీఎంతో చర్చించనున్నామన్నారు. పటాన్‌చెరు ఇక్రిశాట్ ఎన్‌హెచ్ 65 జాతీయ రహదారి నుంచి ప్రారంభమైన ఆర్ఆర్ 7 వరకు, ఈఎస్ఐ ఆసుపత్రి ముందు నుంచి అన్నమయ్య కాలనీ నుంచి తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు కొత్త రోడ్డు నిర్మాణానికి జిహెచ్ఎంసి, బీహెచ్ఈఎల్ అధికారులతో చర్చలు జరుపుతున్నామని, త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి అయ్యేలా చొరవ తీసుకుంటున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో దిశా కమిటి సభ్యులు కాసాల సుధాకర్, బిజెపి నాయకులు మల్లెపల్లి రాజేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంషాబాద్ రాజు, బాలాజీ, లచ్చిరామ్ నాయక్, ఎంఐజి సొసైటీ అధ్యక్షులు అజీమ్, కంజర్ల కృష్ణమూర్తి చారి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ మార్కెటింగ్‌తో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

-బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

రామచంద్రాపురం, మార్చి 1, ప్రభాతవార్త: డిజిటల్ మార్కెటింగ్‌తో మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి అన్నారు. ఆదివారం భారతీ నగర్ డివిజన్ పరిధిలో డిఎంఎస్ సమృద్ధి సంస్థ ఫౌండర్ డాక్టర్ అశ్లీషా ఏదల ఏర్పాటు చేసిన డిజిటల్ మార్కెటింగ్ ప్రదర్శనలను గోదావరి అంజిరెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ డిఎంఎస్ సమృద్ధి సంస్థ మహిళలకు డిజిటల్ మార్కెటింగ్‌లో శిక్షణ ఇస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో 8 సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు మార్కెటింగ్ చేసే తీరుపై అవగాహన కల్పించడం శుభపరిమాణమన్నారు. కార్యక్రమంలో డిఎంఎస్ సంస్థ అధ్యక్షురాలు రమా శ్రీనివాస్, గ్రోత్ అధికారి వాసంతి చందా, ట్రైనింగ్ అధికారి సుజిత్, కోశాధికారి అనిత, సభ్యులు జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

పోసానిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

చౌటకూరు, మార్చి 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోసానిపల్లిలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎంపిడిఓ కె శంకర్‌లు పాల్గొని ప్రజలకు పౌర హక్కులు, విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. పౌర హక్కులను పరిరక్షిస్తూనే మరో వైపు బాధ్య తగా వ్యవహరించాలని సూచించారు. సమా జంలోని ప్రతి ఒక్కరికి సమానత్వం, స్వేచ్ఛా , మత స్వేచ్ఛ, సాంస్కృతిక విద్యా హక్కు లను రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె రేణుక బాలరాజ్, ఆర్ఐ ప్రమోద్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి సుకన్య పాల్గొన్నారు.

పోసానిపల్లిలో పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కిష్టయ్య

స్కీమ్‌లను బంద్ చేస్తూ ...
స్కాంలను ఓపెన్ చేసింది కాంగ్రెస్

కోహీర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం హరీష్‌రావు

జహీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: నూతనంగా ఏర్పడిన కోహీర్ మున్సిపాలిటీలో ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చేసిన హామీలైన పెన్షన్‌లు, రైతు బంధు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల్లో తులం బంగారం హామీలను చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తీసుకువచ్చిన స్కీమ్‌లను బంద్ చేస్తూ స్కాంలను ఓపెన్ చేశాడని విమర్శించారు. కోహీర్ మున్సిపాలిటీలో 16 వార్డుల నుంచి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగెస్ సర్కార్ విఫలం

-కేసిఆర్‌ను తిట్టడంపై ఉన్న శ్రద్ధ పరిపాలనపై లేదు

-ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు

జహీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: శాసన సభ ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి చేసిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలోని రాంనగర్, కుమార్ హోటల్, పస్తాపూర్ కమాన్‌ల వద్ద ఏర్పాటు చేసిన వీధి ప్రచార సభల్లో పాల్గొని ప్రసంగించారు. ఫెన్షన్లు 4వేలకు పెంచుతామని, రైతు బంధు, మహిళలకు 2500 పెన్షన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల్లో 1లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తామని చేసిన హామీలను అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు అవుతున్నా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణంలో అన్ని కుల సంఘాలకు స్థలాలతో పాటు భవనాల నిర్మాణానికి కోటి రూపాయలను మంజూరు చేశామని గుర్తు చేశారు. హజాపూజ్ షాదీ ఖానాలకు కోటి రూపాయలను మంజూరు చేస్తే సంగం నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వాపస్ చేసిందని విమర్శించారు. కేసిఆర్ హయాంలో పట్టణంలో సెంట్రల్ లైటింగ్, ఇంటింటికి నల్ల ఏర్పాటు చేశామన్నారు. బిఆర్ఎస్ వల్లే అజారుద్దీన్‌కు మంత్రి పదవి లభించిందన్నారు.

-బిజెపి ఓటేస్తే మోరిలో వేసినట్టే...

మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తే ఆ ఓటు మురికి కాల్వలో వేసినట్టే అవుతుందని, బిజెపితో ఓరిగేమి లేదన్నారు. బిజెపి పైసాకు కూడా అమ్ముడు కాదని విమర్శించారు. మహారాష్ట్రలో ఎంఐఎం పార్టీ బిజెపితో మున్సిపల్ ఎన్నికల్లో పొత్తు పెట్టుకుని డిప్యూటీ మేయర్ పదవిని తీసుకుని సెక్యూలరిజానికి తూట్లు పొడిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఓట్లతో బుద్దిచెప్పాలని సూచించారు. మొన్సిపల్ ఎన్నికల్లో 37వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపల్‌కు పంపాలని, మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే మానిక్‌రావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం, బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు ఎం వేణుగోపాల్, ఎండి తంజీం, సయనయద్ మోయుద్దీన్, ప్రవంతి నామకిరణ్, మంజుల, ముత్యాల శివకుమార్, మహిపాల్ విజయలక్ష్మి, పురుషోత్తంరెడ్డి పుష్ప, ఎన్ విజయలక్ష్మి, జహీర్ అలీ, యాకూబ్, బండి మోహన్, అబ్దుల్లా, నాయకులు నామ రవికిరన్, తట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

సదాశివపేట,మార్చి 1 (ప్రభాతవార్త): మహిళలు తన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యోద్దేశమని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం చందాపూర్ గ్రామం లో ఆమె పర్యటించారు. గ్రామం లో నూతనంగానిర్మించనున్న సిసి రోడ్, మహిళా సమాఖ్య భవనానికి, స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా గ్రామం లో ఇటీవలే నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళలకుఉచిత బస్సు అవకాశం కల్పించింది అన్నారు. మహిళలకు పావులా వడ్డీ రుణాలు, మహిళా సంఘాల కు పక్కా భవనాలు, పెట్రోల్ బంక్ లను సైతం ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు బస్సులు కేటాయించి మహిళల తో నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ప్రతీ విషయంలో మహిళల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, గ్రామ సర్పంచ్ పట్లోల్ల మల్లేష్ , ఉప సర్పంచ్ , వార్డు మెంబర్లు , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న



విజయిభవ ప్రేరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న హరీష్‌రావు

విద్యార్థుల స్థితిని గతిని మార్చేదే పదోతరగతే

-మంచి మార్కులతో పాసైతే మీ రాత మారుతుంది
-ఏకాగ్రతతో చదివితే లక్ష్యాన్ని సాధిస్తారు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
విద్యార్థుల స్థితిని గతిని మార్చేదే పదో తరగతేనని..మంచి మార్కులతో పాసైతే మీ రాత మారుతుందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలో ఆదివారం నిర్వహించిన టెన్త్ విద్యార్థులకు విజయిభవ ప్రేరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్ధిపేట అన్నింట్లో ఆదర్శంగా నిలుస్తుందని..టెన్త్ ఫలితాల్లో ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ యేడాది టెన్త్ ఫలితాల్లో సిద్ధిపేటను మొదటి స్థానంలో నిలిపి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఏకాగ్రతతో చదివితే లక్ష్యాన్ని సాధిస్తారని తెలిపారు. టెన్త్ జీవితంలో ఒక మెట్టు అన్నారు. నియోజకవర్గంలో 2875 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయబోతున్నారని వివరించారు. మీ చేతుల్లోనే మీ భవిష్యత్ ఉంటుందని మంచి మార్కులు సాధిస్తే ఐ ప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తానని తెలిపారు. స్వంత ఖర్చులతో ప్రత్యేక తరగతులకు స్నాక్స్ ఏర్పాటు చేయించానని పేర్కొన్నారు. బాగా చదివి ఆల్ ఇండియా సర్వీస్‌లో స్థానం సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో
మాదిగ అమరవీరుల దినోత్సవం

మాదిగ అమరవీరుల చిత్ర పటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

బెజ్జంకి, మార్చి 1,ప్రభాతవార్త :
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరుల చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరు పర్శరాములు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 యేండ్లు అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించమంటే అమరుల త్యాగాల మూలంగానేనని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు, గౌడ సంఘం, స్వేరో నాయకులు చింతకింద పర్శరాములు,మోదుంపల్లి రాజు, బెజ్జంకి శంకర్, బోనగిరి చంద్రయ్య, చిలుముల రవీందర్, లింగాల శ్రీనివాస్, బోనగం రమేష్, బొర్ర సురేష్, ఉప్పులేటి బాబు, సుంకు సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుగ్గిళ్ళలో ఉచిత కంటి వైద్య శిబిరం



ఉచిత కంటి వైద్య శిబిరం కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బెజ్జంకి, మార్చి 1,ప్రభాతవార్త :
మండల పరిధిలోని గుగ్గిళ్ళ గ్రామంలో క్లియర్ విజన్ కంటి ఆసుపత్రి హైదారాబాద్, ప్రేరణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ నవీన,ఎన్.వి. సుభాష్‌ల సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ గుగ్గిళ్ళ మల్లయ్య ప్రారంభించి మాట్లాడారు, ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు,కంటి అద్దాలు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు పాడి గేదె మృత్యువాత

కోహెడ, మార్చి 1,ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని కోహెడలో ఆదివారం పాము కాటు వేయడంతో పాడి గేదే మృత్యువాత పడింది. అదే గ్రామానికి చెందిన వేల్పుల మల్లయ్య వ్యవసాయం బావి వద్ద రోజు మాదిరిగానే గేదేను కట్టివేసినట్లు బాధితుడు తెలిపారు.వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా పాడి గేదే పాముకాటు వేయడంతో మృత్యువాత పడినట్లు గుర్తించారు. పాడి గేదే మృతి చెందడంతో త్రీవ నష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు కోరారు.

పాము కాటుకు మృత్యువాత పడిన పాడి గేదే

శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఎస్సీ కాలనీకి నూతన స్వాగత తోరణం
స్వంత నిధులతో శంకుస్థాపన చేసిన కౌన్సిలర్ పొన్నాల ప్రమీల

గుమ్మడిదల మార్చి 1 ప్రభాతవార్త: గుమ్మడిదల మున్సిపాలిటీ 15వ వార్డులోని ఎస్సీ కాలనీలో నూతన స్వాగత తోరణం నిర్మాణానికి కౌన్సిలర్ పొన్నాల ప్రమీల తమ సొంత నిధులను కేటాయించి శంకుస్థాపన చేశారు. ఈ కమాన్‌ను గుమ్మడిదల మాజీ సర్పంచ్ కీర్తిశేషులు పొన్నాల విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేయనున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఎస్సీ కాలనీ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా కృషి చేస్తామని కౌన్సిలర్ ప్రమీల స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్,వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తుడుం రవి,కౌన్సిలర్లు ఆకుల మాధవి, యంజాల సంజీవరెడ్డి, మూడుచింతల నరేందర్ రెడ్డి,సురభి కుమార్ గౌడ్, చక్రపాణి, మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాసరెడ్డి, హుస్సేన్, దప్పు శ్రీనివాస్, పలువురు , స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో కష్టపడి పని చేసుకోవాలి...

మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్..

గుమ్మడిదల మార్చి1 ప్రభాతవార్త నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి జెసిబి, ట్రాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్ యజమానులు వాహనాలకు ఇన్సూరెన్స్ డ్రైవర్లకు లైసెన్స్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్ అన్నారు.ఆదివారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో నూతన ట్రాక్టర్స్ జెసిబి వాహనదారులు అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి కౌన్సిలర్స్ మూడు చింతల నరేందర్ రెడ్డి, కత్తుల రమేష్, సురభి కుమార్ గౌడ్, శ్రీమార్గం చక్రపాణి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మేకల యాదగిరి,

తదితరులను శాలువాలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... గుమ్మడిదల గ్రామానికి చెందిన ట్రాక్టర్ జెసిబి టిప్పర్ వాహనదారులు కలిసికట్టుగా ఉండి సర్వే నంబర్ 109 లో జరుగుతున్నటువంటి నిర్మాణాలలో గ్రామానికి చెందిన వాహనాలకు పని కల్పించాలన్న మంచి సదుద్దేశంతో ఏర్పాటు చేసుకున్నటువంటి యూనియన్ దారులు కలిసికట్టుగా ప్రతి ఒక్కరు ఉండాలని సూచించారు తమ ప్రాంతంలో అభివృద్ధి పనులకు తమ వాహనాలకు పని కల్పించే విధంగా పాలకవర్గం చూస్తుందన్నారు ఏమీ జరిగినప్పటికీ యూనియన్ విడగొట్టడానికి కొంతమంది ఆకతాయిల మాటలతో విడిపోకుండా కలిసికట్టుగా ఉండాలని సూచించారు మీరు కోరిన విధంగా మినీ టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పనులలో గ్రామంలోని వాహనాల ద్వారానే పనులు జరిపే విధంగా సంబంధిత పారిశ్రామిక ప్రాంత వాసులతో మాట్లాడి పనులు కల్పిస్తామన్నారు కార్యక్రమంలో ముద్దంగుల వడ్డే ఎల్లయ్య, యూనియన్ అధ్యక్షులు సంగం కుమార్, ఉపాధ్యక్షులు కాశబోయిన ఆంజనేయులు, కార్యదర్శి ముద్దంగుల భాస్కర్, మధ్యేటి మల్లేష్ క్యాషియర్ ఓనర్ సైన్ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

గజేంద్ర మోక్ష ఆశ్రమంలో కాలా కీర్తన సేవ

సిర్గాపూర్, మార్చి 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని గజేంద్ర మోక్ష ఆశ్రమలో గత వారం రోజులుగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్త కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాలా కీర్తన సేవ కార్యక్రమం శ్రీ కరణ్ గజేంద్ర మహారాజ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీ కరణ్ గజేంద్ర మహారాజ్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భగవంతుడిపై ప్రేమ విశ్వాసంతో ఆధ్యాత్మిక చింతనతో మానవ జన్మ సార్థకం అవుతుందన్నారు. కార్యక్రమంలో కర్ణాటక, మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రుక్మిణి సమేత పాండురంగా స్వామిని దర్శించుకుని శ్రీ కరణ్ గజేంద్ర మహారాజ్ ఆశీస్సులు అందుకున్నారు.

గజేంద్ర మోక్ష ఆశ్రమంలో కాలా కీర్తన సేవలో ప్రసంగిస్తున్న శ్రీ కరణ్ గజేంద్ర మహారాజ్

ఉపాధ్యాయులను అవమానించడం హేయమైన చర్య

తపస్ మెదక్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు

పావన్నపేట, మార్చి 1, ప్రభాతవార్త : తెలంగాణ విద్యా కమిషన్ ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి భంగం కలిగే విధంగా మాట్లాడటం దురదృష్టకరమని తపస్ మెదక్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన విలేకరితో మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ ఉద్యోగులందరూ జీతాలు తీసుకుంటున్నప్పటికీ కేవలం ఉపాధ్యాయుల జీతాల గురించి నివేదికలో పొందుపరిచి, ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గం మైన చర్యని ఆయన పేర్కొన్నారు.విద్యా కమిషన్ చైర్మన్ గురువారం ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని, ఈ కమిషన్‌లో ఉన్న ఏవ్యక్తి కూడా విద్యారంగానికి సంబంధించిన వారు కాకపోవడం శోచనీయం అని ఆయన అన్నారు. విద్యకు సంబంధించిన అంశాలను కాకుండా ఆర్థిక విష యాలను ప్రస్తావించే అధికారం విద్యా కమిషన్కు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయ లోకం పట్ల కమిషన్ చైర్మన్ విషాన్నికక్కడం సమంజసం కాదు.వెంటనే ఆ అంశాలను నివేదిక నుంచి తొలగిం చాలని, ఉపాధ్యాయుల పట్ల చేసిన వ్యాఖ్యలకు విద్యా కమిషన్ చైర్మన్ సభ్యులు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల గురించి పొందుపరిచి ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. ఉపాధ్యాయులను కించపరిచే అంశాలను నివేదికలో ఉన్నాయని వాటిని తొలగించనట్లయితే తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమ చేపడుతుందన్నారు.

మండల విద్యాధికారిగా శేఖర్ బాధ్యతల స్వీకరణ

పెద్దశంకరంపేట, మార్చి 1, ప్రభాతవార్త :పెద్దశంకరంపేట మండల విద్యాధికారి (ఎంఈఓ) గా వెన్నుశేఖర్ ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ పదవిలో సేవలందించిన వెంకటేశం పదవీ విరమణ చేయడంతో ఖాళీ అయిన స్థానంలో శేఖర్ నియామకమయ్యారు. మండలంలోని ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు ప్రభుత్వ విద్యా పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంపై దృష్టి సారిస్తానని ఎంఈఓ శేఖర్ తెలిపారు.అలాగే పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి, బోధన నాణ్యత పెంపు, విద్యార్థుల హాజరు పెంచే దిశగా కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

కెసిఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన హరిపంతులు

మర్కుక్, మార్చి 1 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన నాచారం ఆలయ మాజీ చైర్మన్ హరిపంతులు కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను ఆదివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మండల మాజీ ఎంపిపి పాండుగౌడ్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా హరిపంతులు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధి ముట్రాజ్‌పల్లి రోడ్డులో గల వైష్ణవి గార్డెన్‌లో తన కుమార్తె వివాహం జరుగనుండగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కెసిఆర్‌ను కోరినట్లు తెలిపారు. అలాగే వివిధ పార్టీల పెద్దలకు, పలువురు ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పలికినట్లు తెలిపారు.

ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షునిగా లింగ శేఖర్

వర్గల్, మార్చి 1 (ప్రభాతవార్త):

వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా లింగ శేఖర్, ఉపాధ్యక్షునిగా కిచ్చుగారి పాండులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లింగ శేఖర్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను సన్మానించారు.

మోడల్ ఐక్యరాజ్యసమితి పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపిక

మనోహరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్లకల్‌లో 9వ తరగతి ఇద్దరు విద్యార్థులు సమీక్ష, ఐశ్వర్యలు మోడల్ ఐక్యరాజ్య సమితి పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి గైడ్ టీచర్లుగా సోషల్ ఉపాధ్యాయులు స్వరూప రాణి, కవిత ఉన్నారని తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలల కార్యక్రమాల్లో భాగంగా సోషల్ ఫోరం సహకారంతో మోడల్ ఐక్యరాజ్యసమితి పోటీలు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి విజయ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్ భవన్లో నిర్వహించారు. విద్యార్థులు 56 దేశాల ప్రతినిధులుగా, అంతర్జాతీయ జర్నలిస్టులుగా చర్చల్లో పాల్గొన్నారు. వీరిలో 11 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఇందులో ఇద్దరు విద్యార్థులు మన పాఠశాలకు చెందినవారు కావడం పట్ల జిల్లా విద్యాధికారి విజయ అభినందించినారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేశారు.

ఎంపికైన విద్యార్థుల దృశ్యం.

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవికుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా రవికుమార్

ఝరాసంగం, మార్చి 1, ప్రభాతవార్త: మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా మండల పరిధిలోని దేవరంపల్లి సర్పంచ్ పట్లోళ్ల రవికుమార్, ఉపాధ్యక్షులుగా గినియర్‌పల్లి సర్పంచ్ కుమ్మరి రాజేశ్వరిలను మండల సర్పంచ్‌లు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత్‌రావు పాటిల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ పులిమామిడిమమత రాజులను సన్మానించిన పోల శ్రీనివాస్ మిత్ర బృందం

సదాశివపేట, మార్చి 1 (ప్రభాతవార్త):

పట్టణంలోని గురునగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు ఇటీవల మున్సిపల్ కౌన్సిలర్ పులిమామిడి మమతను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పోల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానన్నారు.రాజు చేసిన సేవలను సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ మర్చిపోలేరని అన్నారు. అదేవిధంగా సదాశివపేట పట్టణంలో ఉండేటువంటి టీచర్స్ కి మీటింగ్స్ ఏర్పాటు చేసుకొనుటకుగాను ఎటువంటి భవనం లేదన్నారు.సదాశివపేట పట్టణంలోని ఉపాధ్యాయుల కొరకు టీచర్స్ భవన నిర్మాణానికి స్థలాన్ని ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, సోమ శంకర్,పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

సిఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరకు సన్మానం

సదాశివపేట, మార్చి 1 (ప్రభాతవార్త):

సదాశివపేటలోని సీఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు మరియు కౌన్సిలర్లు అరుణ్ కుమార్, నర్సింలుకు సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రేణుక చిరు మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోపాస్టర్ గిరి ప్రసాద్, సుధాకర్, ప్రభు, నాగయ్య, శేఖర్, రాజు, సుందర్, ఏసు,రాజు, సామిల్, శంకరయ్య, సత్యం, రాజు, కుమార్, కృష్ణ, శీను, సురేష్, రాజు, స్త్రీల మైత్రి సభ్యులు, సిఎస్ఐ చర్చ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయండి

-2003 డిఎస్సీ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు కుకునూరి శేఖర్

మర్కుక్, మార్చి 1 (ప్రభాతవార్త):

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు కుకునూరి శేఖర్

ఈనెల 7న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహిస్తున్న మహా విజ్ఞాపన సభకు డిఎస్సీ 2003 ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని 2003 డిఎస్సీ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు కుకునూరి శేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రమైన మర్కుక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం 2004 జనవరి 1 నుండి తన పరిధిలో ఉన్న ఉద్యోగులందరికీ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలు చేస్తుందని, కానీ గత నాలుగు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తన పరిధిలోని ఉద్యోగులందరికీ 2004 జనవరి 1 ముందు నోటిఫికేషన్ వచ్చి నియామకం ఆలస్యమైన ఉద్యోగులందరికీ 57/4 మరియు 57/5 ఉత్తర్వుల ఆధారంగా తమ పరిధిలోని ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేస్తుందని, అదే విధానాన్ని రాష్ట్ర ఉద్యోగులందరికి కూడా వర్తింపజేయాలని సుప్రీంకోర్టు తెలియజేసిందని తెలిపారు.దేశంలో ఇప్పటికే 16 రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం అమలుచేసిన 57 జివో అమలు చేశాయి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో 2003 డిఎస్సీ ఉపాధ్యాయులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడంతో గత సంవత్సరం జులై 29న రాష్ట్ర హైకోర్టు 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు నోటిఫికేషన్ వచ్చి ఆ తర్వాత నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఈ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని, దీనికి నిరసనగా ఈనెల 7న ఇందిరాపార్కు వద్ద మహా విజ్ఞాపన సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు గజ్వేల్ డివిజన్ పరిధిలోని 2003 డిఎస్సీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బాలకిషన్, నాగరాజు ఉన్నారు.

జ్ఞానానికి మార్గదర్శి శంకరాచార్యులు

-5న బర్దీపూర్‌లో విగ్రహావిష్కరణ

ఝరాసంగం, మార్చి 1, ప్రభాతవార్త: సనాతన ధర్మ పరిరక్షణలో విశిష్ట స్థానంలో ఉన్న జగద్గురు ఆదిశంకరాచార్యులది భారతీయ ఆధ్యాత్మిక లోకంలో చిరస్థాయిగా నిలిచుంటారని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామని 1008 అవదూత గిరి మహారాజ్ (అప్పగారు) అన్నారు. ఈ నెల 5 తారీఖున దత్తగిరి మహారాజ్ అమరతిథిని పురస్కరించుకుని ఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని ఆవిష్కరించే కార్యక్రమం గోడపత్రికను ఆదివారం ఆశ్రమంలో ఆవిష్కరించారు. భారత దేశంలోని ఆయా ప్రాంతాల్లోని దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆది శంకరాచార్యులకు సంబంధించి 108 విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఈ నెల 5న బర్దీపూర్‌లో ఆదిశంకరాచార్యుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ హాజరుతున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, శ్రీ కేతకి ఆలయ కమిటి మాజీ చైర్మన్ నీలా వెంకటేశం గుప్తా, నాగన్న పాటిల్, అంజన్న, వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దత్తగిరి మహారాజు

రైతుల శ్రేయస్సే రేవంత్‌రెడ్డి సర్కార్ లక్ష్యం

నియోజకవర్గ ఇన్‌చార్జి : హరికృష్ణ

సిద్దిపేట అర్బన్, మార్చి 1, ప్రభాతవార్త :

రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. మండల పరిధిలోని తడ్కపల్లి గ్రామానికి చెందిన రైతులు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల

తడ్కపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్

కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణకు విన్నవించారు. వెంటనే స్పందించిన హరికృష్ణ విద్యుత్ అధికారులతో మాట్లాడి గ్రామానికి 63 కెవి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తమ గ్రామానికి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించిన హరికృష్ణకు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు తడ్కపల్లి మహేష్, పర్శరాములు, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామిగౌడ్

కొమురవెల్లి, మార్చి 1, ప్రభాతవార్త :

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామిగౌడ్ తెలిపారు. మండల పరిధిలోని రసూలాబాద్‌లో రోడ్డు ప్రమాదాల నివారణపై సారధి కళా ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సోషల్ మీడియకు దూరంగా ఉండాలన్నారు.యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే పోలీస్ టోల్ ఫ్రీ నంబరు 100కు ఫోన్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కె.హైమావతి, జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బిజ్జూరి రవికుమార్ తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో సాంస్కృతిక సారధి కళాబృందం సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, గంజాయి నియంత్రణ పై కళాకారులు ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రోళ్ల సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామిగౌడ్, వార్డు సభ్యులు బహుదూర్, రాధిక కిరణ్, అబ్దుల్లా నర్సయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య, సారధి టీం బృందం పిల్లిట్ల శ్యామ్ సుందర్, పిన్నింటి రత్నం, కనకయ్య, హరిప్రసాద్, శ్రీనివాస్, ప్రకాష్, సిద్దులు, భిక్షపతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి సమక్షంలో బిజెపిలో చేరికలు

హత్నూర మార్చి 1,ప్రభాతవార్త :

హత్నూర మండలం సాదుల్ నగర్ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు, గ్రామస్తులు ఆదివారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారని హత్నూర మండల బిజెపి శాఖ అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్ తెలిపారు. ఎంపీ రఘునందన్ రావు వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని మరియు అభివృద్దిని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమములో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజమల్లారెడ్డి, చందాపూర్ సర్పంచ్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

నాచగిరి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

వర్గల్, మార్చి 1 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రంలో ఈనెల 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆదివారం శ్రీమాన్ శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిలకు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రంగాచారి, సహాయకులు సుధాకర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉప ప్రధాన అర్చకులు వి.కృష్ణమాచార్యులు, పురోహితులు గోపాలకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ దేవనాథ జీయర్ స్వామికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

కళారత్న అవార్డు గ్రహీత శంకర్‌నారాయణను సన్మానిస్తున్న దృశ్యం

విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా పురస్కారాలు

గజ్వేల్, మార్చి 1 (ప్రభాతవార్త):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ రచయిత, స్వరకర్త, గాయకుడు విశ్వేశ్వరరావు కుటుంబ సభ్యుల సహకారంతో వారి మాతృమూర్తి కీర్తిశేషులు విజయలక్ష్మి జ్ఞాపకార్థం ఆదివారం గజ్వేల్‌లో వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తునికి ఉమారాణి విద్య, డాక్టర్ దూబకుంట మంజుల, పెండ్యాల భార్గవి మహేష్, కొత్త ముక్తాబాయ్, సుధారాణి కృష్ణంరాజు, షేర్ల నాగలక్ష్మిలకు పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా శ్రీవాణి రోహిత్ వ్యవహరించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, కళారత్న అవార్డు గ్రహీత శంకర్‌నారాయణ, విశిష్ట అతిథులుగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర గొప్పదని, వారు అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్తున్నారని అన్నారు. విశ్వేశ్వరరావు మంజుల మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి సంవత్సరం ఇలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్‌గుప్తా, లయన్ నేతి శ్రీనివాస్, వసంత, అరుణ, రాజేశ్వర్, దివాకర్‌రావు, శ్రీనివాస్‌రావు, మధుసూదన్‌రావు, రోహిత్, రవీందర్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పోసానిపల్లిలో పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కిష్టయ్య

పోసానిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

చౌటకూరు, మార్చి 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోసానిపల్లిలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎంపిడిఓ కె శంకర్‌లు పాల్గొని ప్రజలకు పౌర హక్కులు, విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. పౌర హక్కులను పరిరక్షిస్తూనే మరో వైపు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి సమానత్వం, స్వేచ్ఛా, మత స్వేచ్ఛ, సాంస్కృతిక విద్యా హక్కులను రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె రేణుక బాలరాజ్, ఆర్ఐ ప్రమోద్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి సుకన్య తదితరులు పాల్గొన్నారు.

జరిగిన ఏం బాజా సే ఫైనల్ బగ్గీ వాహనాల పోటీలో విజేతలైన వారికి బహుమతులు అందజేసిన ప్రతినిధులు

విజయవంతంగా ముగిసిన మెకానికల్ బాజా సే ఇండియా 2026 ఫైనల్ రేసింగ్ బగ్గీల పోటీలు

నర్సాపూర్, మార్చి 01 ప్రభాతవార్త: మెదక్ జిల్లా నర్సాపూర్ లోని బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు రోజులుగా జరిగిన "ఈ బాజా సే ఇండియా 2026బగ్గీల పోటీలు" ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యా అతిధిగా మెదక్ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ సి.ఎస్. మహేందర్ గారు హాజరయ్యి ఆయనమాట్లాడుతూ బాజా సే ఇండియా పోటీలలో పాల్గొంటున్న టీమ్స్ కి అభినందనలు తెలియచేశారు. విద్యార్థులు సంతోషముగా క్రేడా స్ఫూర్తి ప్రదర్శించాలని చెప్పారు. అనంతరం పోటీలను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీ ఆదిత్య విస్సం గారు జాయింట్ సెక్రటరీ శ్రీ సాయి సుమంత్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఇటువంటి పోటీలు నిర్వహిండం ప్రథమమని అటువంటి పోటీలు 2024, 2025, 2026 వరుసగా మూడు సార్లు నిర్వహించబడిన ఘనత నర్సాపూర్ పివిఆర్ఐటి ఇంజనీరింగ్ కాలేజీకి దక్కుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పటం జరిగింది.బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే ప్రధానఉపన్యాసంలో మాట్లాడుతూ తమ కళాశాలలో జాతీయ స్థాయి పోటీలు బాజా పోటీలు నిర్వహించటం యిది మొదొవసారి అని మా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చెర్మన్ శ్రీ కె వి విష్ణురాజు గారి దూరదృష్టి కోర్ ఇంజనీరింగ్ యొక్క ప్రాధాన్యతను తెలిపేందుకు గర్వపడుతున్నామన్నారు. ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు పుష్కలంగా వచ్చేందుకు నిరంతరం పరితపిస్తారని వారి ఆలోచన రూపమే నేటి ఈ భారీ ఖర్చుత్తో కూడిన పోటీలు నిర్వహిస్తున్నామని తెలియపరిచారు

ఈ కార్యక్రమానికి అతిధిగా శ్రీ మహేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్, ఒలెక్ట్రా , పాల్గొన్నారు,.డాక్టర్ జి నాగరాజన్, ప్రెసిడెంట్ సే ఇండియా, శ్రీ షుహే కోయెన్, బి 2 బి అమ్మకాలు మరియు మార్కెటింగ్ సలహాదారుడు హెచ్ఐపిపి, మరియు విశిష్ట అతిధిగా శ్రీ శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ రిటైల్, భారత్ పెట్రోలియం పాల్గొన్నారు వారు మాట్లాడుతూ అన్ని టీమ్స్ కు అభినందనలు చెప్పారు